**పత్రికా ప్రకటన**


సమాచార విభాగము, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబయి-400001
ఫోన్: 91 22 2266 0502
ఫ్యాక్స్: 91 22 2266 0358

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**
వెబ్ సైట్ : www.rbi.org.in
ఇ-మైల్ : helpdoc@rbi.org.in


ఏప్రిల్ 13, 2016

**రిజర్వ్ బ్యాంక్‌చే " L" అక్షరం నిగూఢంగా కలిగిన, ₹ 10 విలువగల నోట్లు జారీ**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ త్వరలో, మహాత్మా గాంధి సిరీస్-2005 క్రింద "L" అక్షరం నిగూఢంగా ఉండి, డా. రఘురామ్ రాజన్, గవర్నర్, భారతీయ రిజర్వ్ బ్యాంక్‌చే సంతకం చేయబడ్డ ₹ 10 విలువగల బ్యాంక్ నోట్లు జారీ చేస్తుంది. ముద్రించిన సంవత్సరం "2016" నోటు వెనుకవైపు ముద్రించి ఉంటుంది.

ఈనోట్ల నమూనా, రెండు నంబర్ ప్యానెళ్ళలో ఉన్న సంఖ్యలు – మొదటి మూడు అక్షర-సంఖ్యలు (ప్రిఫిక్స్) ఒకే పరిమాణంలో ఉండి, మిగిలిన సంఖ్యలు ఎడమనుంచి కుడికి ఆరోహణ క్రమంలో పెరగడం తప్ప, మిగిలిన అన్ని విధాలుగా, పూర్వం మహాత్మాగాంధీ సిరీస్-2005 క్రింద జారీ చేసిన ₹ 10 నోట్ల వలెనే ఉంటుంది.




నంబర్ ప్యానెళ్ళలో సంఖ్యలు ఆరోహణ క్రమంలో ఉన్న, ₹ 50, ₹ 100, ₹ 500, ₹ 1000 విలువగల బ్యాంక్ నోట్లు, ఇంతకు ముందే జారీ చేయబడ్డాయి.

ఇంతకు ముందు జారీ చేసిన అన్ని ₹ 10 విలువగల నోట్లూ,  చట్టబద్ధంగా చెలామణిలో కొనసాగుతాయి

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్ అడ్వైజర్**

పత్రికా ప్రకటన: 2015-2016/2413